ఖిలాషాపురంలో ఓటు వేసిన అనంతరం మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

రఘునాథపల్లి, మే 13: ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలులో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. పొన్నాల దంపతులు తమ స్వగ్రామమైన ఖిలాషాపురంలో ఓటుహక్కును వినియోగించుకున్న అనంతరం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అత్యధిక స్థానాలు రావాలని స్వామివారికి మొక్కులు చెల్లించారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వయసుకు తగ్గట్లు మాట్లాడకుండా ఉద్యమ నేత కేసీఆర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. రైతులకు రూ. 2 లక్షల పంట రుణాల మాఫీ, రైతుభరోసా, కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కుంగిన విషయంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పొన్నాల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, కావటి రాజయ్య, యాదగిరి, జిట్టా వీ రస్వామి, కొడిదేటి శంకర్, ముప్పిడి శ్రీనివాస్, నక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

క్యామ మల్లేశం గెలుపు ఖాయం

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, మే 13 : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన క్యామ మల్లేశం గెలుపు ఖాయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్యామ మల్లేశం విజయానికి దోహదపడ్డాయన్నారు. కేసీఆర్ పాలనను ఓటర్లు గుర్తు చేస్తున్నారని పల్లా వివరించారు. మల్లేశం ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, సిద్దిరాం రెడ్డి, మున్నా, కరుణాకర్‌రెడ్డి, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, పుల్లయ్య, నీల శ్రీనివాస్, దస్తగిరి, కొత్తపల్లి కాశీపతి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన క్యామ మల్లేశం

ఓటర్లతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం

జనగామ చౌరస్తా, మే 13 : జనగామ పట్టణ కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం సోమవారం పరిశీలించారు. అంబేద్కర్ నగర్‌లోని 269, 279 పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించి ఓటింగ్ సరళిని ప్రిసైడింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు బీఆర్ఎస్‌తో మాత్రమే నెరవేరుతాయని ప్రజలు బలంగా నమ్ముతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ఎంపీగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, పేర్ని స్వరూప, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253 NT-3277

CHANGE OF NAME

★I, MOTILAL BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as MOTILAL BANOTHU to MOTHILAL NAIK BANOTH (New Name), S/o. BHOJYA NAIK BANOTH, in all my Records. NTW-00

CHANGE OF NAME

★I, SREENIVAS REDDY LINGALA, R/O: H.No. 1-3-84/A, Geetha Nagar, Degree College Road, Jangaon, Warangal-Jangoan-506 167. Changed My Name as SRINIVAS REDDY LINGALA, S/o. Prabhakar Reddy Lingala. NT-327625

CHANGE OF NAME

★I, GOURI BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as GOURI BANOTHU to GOWRI BANOTH (New Name), W/o. MOTHILAL NAIK BANOTH, in all my Records. NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జనగామలోని పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఓటర్లు

దేవరుప్పుల : పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఓటర్లు

జనగామలోని పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే పల్లా దంపతులు

దేవరుప్పుల : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

చిన్నపెండ్యాలో ఓటేసిన యువతులు

ఓటెత్తిన చైతన్యం..

- జిల్లాలో 74.86 శాతం పోలింగ్
- జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 74.69 శాతం
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో 78.54 శాతం
- పాలకుర్తిలో 71.35 శాతం నమోదు
- పలు పోలింగ్ కేంద్రాల్లో మొరాయించిన ఈవీఎంలు
- కేంద్రాల్లో లైటింగ్ వసతి లేక ఇక్కట్లు
- జనగామ 232 బూత్‌లో సెల్‌ఫోన్ లైట్‌తో వృద్ధుడితో ఓటు వేయిస్తున్న సిబ్బంది
- జనగామలో పోలీసుల అత్యుత్సాహం
- ఏసీపీ, సీఐపై ఎమ్మెల్యే పల్లా ఆగ్రహం

జనగామ రూరల్ : ఎల్లంలలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ చౌరస్తా : జనగామలో ఓటు వేసిన కలెక్టర్ దంపతులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య, కుటుంబసభ్యులు

అప్పిరెడ్డిపల్లిలో ఓటు వేసిన గడ్డం సమ్మయ్య

జనగామ, మే 13 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల్లో కీలక ఘట్టానికి సోమవారం తెరపడింది. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజవర్గాల్లో ప్రజలు ఓటేసేందుకు పోటెత్తారు. ఈసారి యువత, మహిళలు ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఉదయం 7 గంటల నుంచే బారులు తీరారు. సాయంత్రం 6 గంటల వరకు సాగిన ప్రక్రియలో తొలి గంటలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. 9 గంటల నుంచి కేంద్రాల వద్ద జనం బారులుతీరి కనిపించారు. మునున్నడూ లేనివిధంగా కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత, వృద్ధులు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వృద్ధులు, నడిచేందుకు సైతం యాతన పడే వృయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో కేంద్రాలకు తరలించి వారితో నేరుగా ఓటు వేయించారు. అయితే జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించగా, కేంద్రాల్లో లైటింగ్ వసతి లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. జనగామ జిల్లా కేంద్రంలోని 232 పోలింగ్ బూత్‌లో లైటింగ్ లేక ఈవీఎంలపై ఉన్న గుర్తులు కనిపించడం లేదని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో సిబ్బంది సెల్‌ఫోన్ లైటింగ్ నడుమ కొద్దిసేపు పోలింగ్ జరిపించారు. జనగామ, పెంబర్తి, గానుగుపహాడ్ సహా పలుచోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల నడుమ వాగ్వాదం జరిగింది. జనగామలోని ధర్మకంచ పోలింగ్ కేంద్రం ఆవరణలోకి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డిని అనుమతించడంపై స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసి ఏసీపీ, అర్బన్ సీఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఈసారి పోల్‌చిట్టీలు, ఓటరు జాబితాలో తమ పేర్లు గల్లంతు వంటి ఫిర్యాదులు ఓటర్ల నుంచి రాలేదు. అధికార యంత్రాంగం ఓటు చైతన్యం, పోల్‌చిట్టీలు వంటి అంశాలపై అవగాహన కల్పించడంతో ఓటుహక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం వచ్చింది. జనగామ నియోజకవర్గంలోని పలు కేంద్రాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఓటింగ్ సరళిని పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం సందర్శించారు. పాలకుర్తిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

జనగామలో ఓటేసిన ఎమ్మెల్యే పల్లా కుటుంబం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహా ఆయన సతీమణి నీలిమ, కుమారుడు అనురాగ్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ప్రభుత్వ బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. జనగామ మండలం ఎల్లంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రఘునాథపల్లి మండలం ఖిలాషాపురంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, స్టేషన్‌ఘన్‌పూర్‌లో డాక్టర్ రాజయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా దంపతులు జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ కాలేజీ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

జిల్లాలో పోలింగ్ 74.86 శాతం

జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈసారి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ జరిగింది. ఉదయం 9గంటలకు జిల్లా వ్యాపితంగా మూడు నియోజకవర్గాల్లో 11.36 శాతంగా నమోదైంది.11 గంటలకు 28.37శాతం, మధ్యాహ్నం 1 గంటకు 46.10 శాతం, 3 గంటలకు 61.39 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 71.11శాతం నమోదైతే.. ఎన్నికల సంఘం గంట సమయం పెంచిన తర్వాత సాయంత్రం 6 గంటలకు జిల్లాలో 74.86 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ సెగ్మెంట్‌లో 74.69 శాతం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 78.54 శాతం, పాలకుర్తిలో 71.35 శాతం పోలింగ్ నమోదైంది.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని 32 గ్రామపంచాయతీల పరిధిలో 41 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా ఉదయం 11 గంటల వరకే 27 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 3 వరకు 65 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. యువ ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధర్మాపురం, దేవరుప్పుల, కడవెండిలోని పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని సమీక్షించి బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోలుకొండ, నీర్మాల, కడవెండిలో పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

నర్మెటలో..

నర్మెట : మండలంలో 22 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ బూత్‌లకు వచ్చేలా వాహనాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు గద్దల పద్మ నర్సింగరావు దంపతులు వారి స్వగ్రామమైన గండిరామవరంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జనగామ డీసీపీ సీతారాంనాయక్ నర్మెట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

జనగామలో పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

పోలింగ్ సరళిని ఎస్సై శ్రీకాంత్ యాదవ్‌ను అడిగి తెలుసుకున్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని 32 గ్రామపంచాయతీల పరిధిలో 41 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా ఉదయం 11 గంటల వరకే 27 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 3 వరకు 65 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. యువ ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధర్మాపురం, దేవరుప్పుల, కడవెండిలోని పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని సమీక్షించి బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోలుకొండ, నీర్మాల, కడవెండిలో పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

పాలకుర్తి రూరల్ : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య దంపతులు మండలంలోని గోపాల్‌నగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కట్కూర్‌లో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంగౌడ్ దంపతులు, బచ్చన్నపేటలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, నాగిరెడ్డిపల్లిలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి ఓటును వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని నవాబుపేట, సిరిపురంలో మాక్‌పోలింగ్ అనంతరం సాంకేతిక లోపం ఏర్పడి పోలింగ్ అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. 18 గ్రామపంచాయితీల పరిధిలో 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటింగ్ సరళిని అడిషనల్ డీసీపీ సురేశ్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సలేందర్‌రెడ్డి, ఎంపీవో మల్లికార్జున్ ,ఎస్సై చింత రాజు పర్యవేక్షించారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో 56 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. భారీ బందోబస్తు మధ్య ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. సాయంత్రం 5 గంటల వరకు మండలంలో 75.94 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్‌యుగేందర్ తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలోని 119 పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు పోలింగ్ సరళని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాలైన స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు, ఇప్పగూడెం, తాటికొండ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండలంలోని పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 15,717 మంది ఓటర్లుండగా వీరిలో 12,060 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 76.76 శాతం పోలింగ్ నమోదైంది. తరిగొప్పుల, భోజ్యతండాలో ఈవీఎంలు కొద్ది సేపు మొరాయించాయి.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలో 75.34 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. జఫర్‌గఢ్, రేగడితండా, షాపల్లి గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించాయి. జఫర్‌గఢ్ పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ సీపీ అంబర్‌కిశోర్‌ఝా సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్/ పాలకుర్తి : మండలంలోని మంచుప్పులలో ఈవీఎం మొరాయించడంతో కొద్ది సేపు పోలింగ్ నిలిచింది. జనగామ డీసీపీ కే సీతారాం, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఆర్‌వో రోహిత్ సింగ్ పోలింగ్ సరళిని సమీక్షించారు. పాలకుర్తి, దర్దేపల్లి, ముత్తారం, మైలారం పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వరంగల్ ఎంపీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. మరోవైపు పాలకుర్తి పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పరిశీలించారు.

తరిగొప్పుల : ఓటేసిన ఎంపీపీ హరితాసుదర్శన్ గౌడ్

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలో 68 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెలే యశస్వినీరెడ్డి పర్యటించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. రంగాపురంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు యత్నించగా 'మీరు స్థానికులు కాదు.. ఎన్ఆర్ఐ...' అని స్థానికులు, బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు.

నర్మెట : వెల్దండలో ఓటు వేసేందుకు బారులు తీరిన జనం

లింగాలఘనపురం : బారులు తీరిన ఓటర్లు

స్టేషన్ ఘన్‌పూర్ : పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా

జఫర్‌గఢ్ : తిడుగులో ఓటు వేసేందుకు క్యూలో మహిళలు

అసౌకర్యాలతో ఎన్నికల సిబ్బంది పాట్లు

అధికారుల తీరుపై పలువురి ఆగ్రహం

జనగామలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో టాయిలెట్స్‌కు తలుపులు లేని దృశ్యం

జనగామ చౌరస్తా, మే 13 : పార్లమెంట్ ఎన్నికల విధుల్లో భాగంగా సోమవారం విధులకు హాజరైన ప్రిసైడిండ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడిండ్ అధికారులు (ఏపీవో), అదర్ ప్రిసైడిండ్ అధికారులు (ఓపీవో)తో పాటు రిజర్వ్‌లో ఉన్న ఎన్నికల సిబ్బంది అసౌకర్యాలతో ఇబ్బందులు పడ్డారు. జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో రిజర్వ్‌లో ఉన్న 80 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకు మధ్యాహ్నం 2 గంటలలోపు భోజనం అందించాల్సి ఉన్నా, 3.30 గంటల వరకు రాకపోవడంతో ఆకలితో అలమటించారు. దీనిపై ఆర్డీవో కొమురయ్య దృష్టికి పలువురు తీసుకెళ్లిన స్పందించ లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వ్‌లో ఉన్న మహిళా ఉద్యోగులకు తాగునీటితో పాటు టాయిలెట్స్ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. టాయిలెట్స్‌కు తలుపులు లేవు. నీటి సౌకర్యం లేకపోవడంతో భయంతో అవసరాలు తీర్చుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన చెందారు. సమయానికి భోజనం అందించకపోవడంతో షుగర్ పేషెంట్లు, గర్భిణులు ఇబ్బందులు పడ్డారు. దిక్కుతోచని పరిస్థితిలో కొందరు బయటకెళ్లి భోజనం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల కోసం 150 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన తమకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని నిరసన వ్యక్తం చేశారు. ఉడకని అన్నం, కూరలను లంచ్ సమయంలో అందించడంతో తినలేకపోయామని, అది తిన్న కొందరు కడుపునొప్పితో ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మంచినీళ్లు కూడా సరిగా ఇవ్వలేదని ఆగ్రహం చెందారు.

పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ నేత జులుం

- ప్రశాంత్‌రెడ్డిని వైఖరిపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన
- గానుగుపహాడ్‌లో లాఠీ ఝుళిపించిన సీఐ

ప్రశాంత్‌రెడ్డి వైఖరిని నిరసిస్తున్న మాజీ మార్కెట్ చైర్మన్ సిద్ధిలింగం, బీఆర్ఎస్ కార్యకర్తలు

జనగామ రూరల్, మే13 : మండలంలోని పెంబర్తిలో కాంగ్రెస్ నాయకుడు కొమ్మురి ప్రశాంత్‌రెడ్డి తన అనుచరులతో కలిసి పోలింగ్ బూత్‌లోకి వస్తుండడంతో జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో విషయం తెలుసుకున్న డీసీపీ సీతారం వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టారు. మరోవైపు శామీర్‌పేటలోనూ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి పోలింగ్ బూత్‌లోకి వెళ్తుండగా బీఆర్ఎస్ నాయకులు అడ్డుచెప్పడంతో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. నేను అసెంబ్లీ ఎజెంట్ అని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం ప్రశాంత్‌రెడ్డిని అక్కడి నుంచి పోలీసులు పంపించారు. మరోవైపు ఎండల తీవ్రతకు గానుగుపహాడ్‌లో స్థానికులు టెంట్లు ఏర్పాటు చేసుకోగా సీఐ రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేస్తూ టెంట్లు ఎందుకు వేశారని లాఠీలను ఝుళిపించడంతో పలువురికి గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా గానుగుపహాడ్, పసరమడ్లలో కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎల్లంలలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ ఈఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని తెలిపారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం : తాటికొండ

చిల్పూరు, మే 13 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని చిల్పూరు, చిన్నపెండ్యాల, పల్లగుట్ట, చిల్పూరు, మల్కాపూర్, రాజవరం, వెంటాద్రిపేట, కొండపూర్‌లో పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి, మాజీ సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, రాజేందర్, గ్రామ అధ్యక్షుడు గుంటి భీములు,